ప్రజావాణికి పోటెత్తిన ఫిర్యాదుదారులు

ప్రజావాణి సమావేశ మందిరం ఎదుట ఎగబడిన జనం

మహ బూబ్‌నగర్ కలెక్ట రేట్, జూన్ 9 : కలెక్ట రేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి జిల్లావ్యాప్తంగా వివిధ మండలాల నుంచి ఫిర్యాదు దారులు సోమవారం పోటెత్తారు. వారిని నిలువరించేందుకు కలెక్టరేట్ సిబ్బంది, పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారి గోడు గోస విని అర్జీలు రాసే దిక్కు లేకుండా పోయింది. సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది కొందరు దరఖాస్తులు రాస్తున్నా.. గత నెలలో.. రెండు వారాల కిందట అర్జీలు సమర్పించి నా.. తమ సమస్య పరిష్కారం కాలేదు.. కాస్తా దరఖాస్తు రాసివ్వండయ్యా.! అని వేడుకున్నా.. రాసే దిక్కు లేకుండా పోయింది. కనీసం తెల్లపేపర్లు సైతం అందుబాటులో ఉంచడం లేదని పలువురు అర్జీదారులు వాపోయారు. ఒక్కసారి వచ్చినవారు మళ్లీ రావొద్దా అయ్యా.! ఇదేం అన్యాయం.. ఇంకెక్కడ న్యాయం దొరుతుందని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

ప్రజావాణికి సమస్యల ఏకరువు

- నా చెల్లిని చదివించండి మేడం ప్లీజ్ అంటూ ఒకరు..
- కన్నకొడుకులు పట్టించుకోవడం లేదంటూ మరొకరు..
- కలెక్టర్ విజయేందిరకు సమస్యలు విన్నవించిన జనం

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 9 : కన్న కొడుకులు పట్టించుకోవడం లేదంటూ వృద్ధ దంపతులు.. అమ్మానాన్నకు మమ్మల్ని పోషించే స్థోమత లేదు నా చెల్లిని చదివించండి మేడం ప్లీజ్ అంటూ ఓ గిరిజన విద్యార్థి.. గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని యువత.. అమ్మిన భూమికంటే ఎక్కువగా పట్టా చేసుకుంటున్నారంటూ ఓ వృద్ధుడు.. అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు చేపట్టడం లేదంటూ ఓ గృహిణి.. ఇలా అనేక మంది వందలాదిగా జనం తమ సమస్యలు గోడు గోస మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి ఎదుట వెల్లబోసుకున్నారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ పరిష్కారం రోజు సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు, అధికారులు ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 120 అర్జీలు అందాయి. వాటిలో కొన్ని ఇలా..

నా చెల్లిని చదివించండి మేడం ప్లీజ్

మా అమ్మానాన్న జీవ నోపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తుంటారు.. నా చెల్లికి చదు వ్రోవాలని ఉంది.. 6వ తరగతి పాస్ అయ్యింది. గురుకుల విద్యాలయంలో కామన్ ఎంట్రన్స్ టెస్టు రాసింది. అయినా సంబం ధిత అధికారులు 7వ తరగతిలో సీటు కన్ఫర్మేషన్ చేయడం లేదు.. దయచేసి నా చెల్లి ముడావత్ శీతల్‌ను చదివించి మా భవి ష్య త్తు బాసటగా నిలవండి.

- ముడావత్ కృష్ణ, మాదారం, హన్వాడ మండలం.

తన చెల్లిని చదివించాలని కలెక్టర్‌ను కోరుకుంటున్న ముడావత్ కృష్ణ

భూమికి హద్దులు చూపండి

మా తాత ముత్తాతల కాలం నుంచి భూమినే నమ్ముకుని జీవిస్తున్నాం. ముగ్గురు కొడుకులు, నలుగురు బిడ్డలు. ఈ మధ్య కాలంలో ఆర్థిక పరిస్థితులు అను కూలించక పోవడంతో ఉన్న పొలంలో 2.22ఎకరాలు భూమిని అమ్మడం జరిగింది. కొనుగోలు దారులు అమ్మిన భూమికంటే మరో అర ఎకరా ఎక్కువగా తీసుకుంటుండ్రు.. హద్దులు చూపి నాకు, నా కుటుం బానికి న్యాయం చేయండి.

- కనకయ్య, చిన్నలింగాలచేడ్, కోయిలకొండ మండలం

గిరిజనుల భూముల్లో అక్రమ నిర్మాణాలు

ఇందిరమ్మ హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 ఎకరాల భూమిని కేటా యించి నిరుపేద గిరిజనులకు ప్లాట్లుగా కేటాయించింది. ఆ భూమిలో ఎవరి తాహతుకు వారు ఇండ్లు నిర్మించుకుని కొత్తతండాను ఏర్పాటు చేసుకున్నారు. మిగిలిన భూమిలో గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని తీర్మానం చేసుకోగా.. ఇప్పుడు కొందరు దళారులు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకుంటూ అక్రమ కట్ట డాలు చేపడుతూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి గిరిజనులకు న్యాయం చేయాలి.

- కొత్తతండా గ్రామ యువత, జడ్చర్ల మండలం

పట్టించుకోవడం లేదు

ముగ్గురు ఆడ పిల్లలు. ఇద్దరు కొడుకులు. కాలక్రమంలో ముగ్గురు ఆడబిడ్డలకు పెళ్లిళ్లు అయ్యి పిల్లలు పుట్టాక వారు చని పోయారు. ఇద్దరు కొడుకులు ఉన్నా.. వారు పట్టించుకోవడం లేదు. ఇళ్లు పొలం లాక్కుని గెంటేశారు. మా ఇద్దరిలో ఒక్కరికి కూడా పింఛన్ రావడం లేదు. కుటుం బాన్ని ఏకం చేసి వృద్ధుల మైమాకు పింఛన్ మంజూరు చేసి పుణ్యం కట్టుకోండి.

- పోషమ్మ, జంగయ్య, చిన్నరేవల్లి, రాజాపూర్ మండలం

సీఎంను కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి కుటుంబ సభ్యులు

ఊట్కూర్, జూన్ 9 : తెలంగాణ క్యాబినెట్‌లో కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి సోమవారం సీఎం రేవం తరెడ్డి ఇంటికి కుటుంబ సభ్యులతో బయలు దేరి మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరిని మంత్రి జూపల్లి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట'

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 9 : జిల్లావ్యాప్తంగా ఈనెల 10 నుంచి 17వ తేదీ వరకు 'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట' కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లా డారు. ఈ కార్యక్రమంలో మూడేళ్లకు పైబడిన పిల్లలను గ్రామ పంచాయతీ, కమ్యూనిటీ సహకారంతో అంగన్‌వాడీల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో సెల్ఫీ తీసు కొని అంగన్‌వాడీ సెంటర్లో నమోదు చేయుటకు ప్రోత్స హించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్తు ప్లాంట్స్ ఏర్పాటుకు అను వైన భూములు గుర్తించేందుకు అవసర మైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి మంత్రులు, సీఎస్, రాష్ట్ర అధికారులకు నివేదించారు. సోమవారం హైదరా బాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, అధికారులు కలెక్టర్, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డారు. ఇందిర మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్, డీఆర్‌డీవో నర్సింహులు, డీఈవో ప్రవీణ్‌కుమార్, సీఎంవో బాలు యాదవ్, ఏఎంవో శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా కోఆర్డి నేటర్ శివయ్య, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి జరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో అత్యుత్తమ విద్య

మహబూ బ్‌నగర్ కలెక్ట రేట్, జూన్ 9 : హైదరా బాద్‌లోని నారాయణ, శ్రీచైతన్య కళాశాలల కంటే అత్యుత్తమ విద్యను మన మహబూ బ్‌నగర్‌లోని కళాశాలలు అందిస్తున్నాయని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని తిరుమల హిల్స్‌లో రిషి బాలికల జూనియర్ కళాశాల క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రెండు సంవత్సరాలు కష్టపడితే మీ జీవితం గొప్పగా ఉంటుందని విద్యార్థినులకు సూచించారు. సమయం వృథా చేస్తే జీవితంలో చాలా కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎంతో మంది విద్యార్థులను ఇంజినీర్లుగా, డాక్టర్లుగా తయారు చేసిన రిషి జూనియర్ కళాశాల యాజమాన్యం నూతనంగా తిరుమల హిల్స్‌లో ప్రతి ష్టాత్మకంగా కార్పొరేట్ సదుపాయాలతో సువిశాలమైన బాలికల డే-కం రెసిడెన్షియల్ క్యాంప స్‌ను ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు.

సీఎం సారూ.. మా డబ్బులు మాకు ఇవ్వండి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 9 : అయ్యా సీఎం సారూ.. మా డబ్బులు మాకు ఇవ్వండి.. ఉద్యోగ, ఉపా ధ్యాయ దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరి ష్కరించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎ స్టీయా టీస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, తాహెర్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూ బ్‌నగర్‌లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావే శంలో వారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న జెడ్పీ జీపీఎఫ్ మెడికల్, సరెండర్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా కొత్త పెన్షన్ విధానాన్ని సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శశిధర్, జిల్లా ఉపాధ్య క్షులు నర్సింహులు గౌడ్, శరణప్ప, మల్లికార్జున్, రాఘవేదర్, శ్రీనివాసులు గౌడ్, ఆంజ నేయులు, మురళి, నాగేంద్ర, గోపాల్ పాల్గొన్నారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS06UC3290	SONALICA DI 745	2017

పై వాహనాలు తేదీ : 10-06-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్.
V. Krishna Goud 9666685933 | Ziauddin Mohd 9949237303

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, జూన్ 9 : ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్ట రేట్‌లో నిర్వ హించిన ప్రజావా ణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తీసుకొచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి ఫిర్యాదులను సంబంధిత అధికారులకు బదిలీ చే సి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుడితో మాట్లాడుతున్న కలెక్టర్

రేపు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక..

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య తోపాటు కమిటీ సభ్యులు ఈనెల 11వ తేదీ బుధవారం పేట జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితుల సమస్యల పరిష్కారంతో పాటు భూ సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై కలెక్ట రేట్‌లో సమావేశం నిర్వ హిస్తారని తెలిపారు. అందుకని జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు హాజరై తమ సమస్యలపై కమిషన్ సభ్యులకు వినతిపత్రాలు అంద జేయాలన్నారు.

పుస్తకాలు, యూనిఫాంలు సరఫరా చేయాలి

పాఠశాలలు పునఃప్రారం భమయ్యే నాటికి అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, యూని ఫాలు సరఫరా చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. సోలార్ పవర్ పాయింట్‌ల కోసం గుర్తించిన ప్రభుత్వ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సదరం స్లాట్ బుకింగ్‌పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ దవాఖాన సూపరింటెం డెంట్ సమన్వయం చేస్తూ పెండిం గ్‌లను క్లియర్ చేయాలన్నారు.

ఉన్నత న్యాయస్థానంలో ఎంపహెచ్‌పీఎస్‌ఏ విజయం

మహబూ బ్‌నగర్, జూన్ 9 : మహబూ బ్‌నగర్ ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంఘం తర ఫు దాఖలైన రిట్ ఫిటిషన్ నెంబర్ 14750/ 2025ను సోమవారం హైకోర్టు స్వీకరించింది. ఈ సందర్భంగా హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ గుర్తింపు లేని పాఠశాలలపై తగిన చర్యలు తీసుకొని, రెండు రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై మహబూ బ్‌నగర్ ఏరియా ప్రైవేట్ స్కూల్స్ అధ్య క్షుడు మల్లేశ్ మాట్లాడుతూ ఇది మహబూబ్‌నగర్ జిల్లాలోని గుర్తింపు పొందిన పాఠశాలలకు ఒక గొప్ప విజయంగా అభివర్ణించారు. ఆర్‌టీఏ ద్వారా సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వక పోవడంతో MAHAPSA చట్టపరమైన మార్గాన్ని అనుసరించి ఈ పిటిషన్‌ను దాఖలు చేయడ వైనదన్నారు. జిల్లా అంతటా ఉన్న పాఠశాలలు ప్రతినిధులు తమ ప్రాంతంలో పనిచేస్తున్నా గుర్తింపు లేని పాఠశాలలు వివరాలను MAHAPSAకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారం ఈథర్ వాట్స్‌ప్ గ్రూప్‌లో లేదా ప్రత్యేకంగా అధ్య క్షులు బొడ్డు మల్లేశ్ ఇవ్వవచ్చు. ఈ సందర్భంగా MAHAPSA న్యాయ పోరాటాన్ని విజయవంతం చేసిన అధ్య క్షులు, కార్యవర్గ సభ్యులకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

మున్సిపాలిటీలోని

ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించిన డీఈ

జడ్చర్ల, జూన్ 9 : జడ్చర్ల మున్సిపాలిటీలోని వార్డుల్లోని కాలనీల్లో గల ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్ శాఖ జడ్చర్ల డివిజన్ డీఈ చంద్రమౌళి పరిశీలించారు. ఐదు రోజుల కిందట పట్టణంలోని సరస్వతిన గర్‌కాల నీలోని పార్కు వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పైరు తగిలి బాలుడు మృతి చెందిన కారణంగా ఆ ప్రాంతాన్ని డీఈ పరిశీలించారు. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్‌వేసి ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను ఎత్తుపెంచి కొత్తవైర్లను వేసినట్లు డీఈ తెలిపారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ సతీశ్, ఏఈలు వెంకటయ్య, ఎర్రన్న, లైన్ మెన్ భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

నిబంధనలతో రైతులకు ఇక్కట్లు

ధన్వాడ, జూన్ 9 : బంగారు ఆభరణాలపై రైతులకు ఇచ్చే రుణంపై ఇటీవల ఆర్‌బీఐ మార్పులు చేయడంతో రైతులకు ఇబ్బందిగా మారింది. గతంలో బ్యాంక్‌లో బంగారు తనఖా పెట్టి అప్పు తీసుకొనే రైతులు ఏడాదికి ఒక్కసారి రెన్యూవల్ చేసుకొనే వారు. కానీ ప్రస్తుతం నిబంధనల వల్ల బంగారు రుణం తీసుకున్న రైతులు ఏడాదిలో మొత్తం డబ్బులు చెల్లిస్తే బంగారాన్ని తిరిగి ఇస్తారు. మళ్లీ రెండు, మూడు రోజుల తర్వాత రైతులకు బంగారాన్ని మళ్లీ తనఖా పెట్టి అప్పు తీసు కోవాలని ఆర్‌బీఐ నిబం ధనలు పెట్టడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, జూన్ 9 : దివ్యాం గులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగులకు మంజూరైన ఉపకర ణాల కోసం అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీలోగా https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పెద్ద ధన్వాడ రైతులపై కేసులు ఎత్తివేయాలి

- ఇథనాల్ కంపెనీ రద్దుకు మద్దతిచ్చిన అఖిల పక్ష నాయకులు

మరికల్, జూన్ 9 : జోగుళాంబ గద్వాల జిల్లా పెద్ద ధన్వాడలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీకి వ్యతి రేకంగా చేపట్టిన ఉద్యమానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు మద్దతు పలికారని, కానీ కంపెనీ యాజమానులు నిర్మాణాన్ని ప్రారం భించడంతో ఏపార్టీ మద్దతు కంపెనీకి ఇచ్చిం దోనని ఇథనాల్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు ప్రశ్నించారు. సోమవారం మరికల్ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం రైతులపై పెట్టిన ఆక్రమ కేసులను వెంటనే ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. కంపెనీ వద్దని చేపట్టిన ఉద్యమంలో కాంగ్రెస్ నాయకుడు సంపత్‌కుమార్ పాల్గొన్నారని, మంత్రి శ్రీధర్ బాబును కలిసి కంపెనీ వద్దని వినతిపత్రం ఇవ్వాలని చెప్పిన సంపత్ కుమార్ కంపెనీ నిర్మాణం చేపడుతున్న రోజు నుంచి కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. నాడు మరికల్ మండలంలోని ఇథనాల్ కంపె నీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇథనాల్ కంపెనీ వద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కంపెనీని మూసివేస్తామని నాటి ఉద్యమంలో ప్రగల్భాలు పలికిన నాయకులు అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా కంపెనీ యథేచ్ఛగా నడుస్తున్న ఎందుకు మూయించడంలేదని ప్రశ్నించారు. రైతుల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆడిన నాటకం బయటపడిందన్నారు. పెద్ద ధన్వాడ, చిత్తనూర్ ఇథనాల్ కంపె నీకు వ్యతి రేకంగా పోరాడిన రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చిత్తనూర్ ఇథనాల్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు చక్రవర్తి, వెంకట్‌రా ములు, డి.చంద్ర శేఖర్, మన్యం కొండ, పృథ్వీ అంబేద్కర్ రాంచంద్రయ్య, మల్లేశ్, లక్ష్మయ్య, ఆలీసాబ్, శ్రీను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఫిర్యాదులపై దృష్టి సారించాలి

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్

నారాయణపేట, జూన్ 9 : ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించి పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగించాలని పేట ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో మొత్తం 8ఫిర్యాదులు వచ్చాయి. భూసంబం ధిత సమస్యలను రెవె న్యూ అధికారులను కలిసి పరిష్కరించుకోవాలన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూ బ్‌నగర్, జూన్ 9 : ప్రతి ఫిర్యాదుకు వెంటనే న్యాయమే అందించడమే తన లక్ష్యమని మహబూ బ్‌నగర్ ఎస్పీ జానకి తెలిపారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రజల నుంచి మొత్తం 25 ఫిర్యాదుల వచ్చినట్లు ఎస్పీ పేర్కొన్నారు. సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులతో ఎస్పీ నేరుగా ఫోన్‌లో మాట్లాడి ప్రతి ఫిర్యాదును చట్టపరమైన విధంగా వేగంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

డిజిటల్ సర్వే పనులు ప్రారంభం

గండీడ్ : సర్వే సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

గండీడ్/మహ్మ దాబాద్, జూన్ 9 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సర్వేను మండలంలోని సాలార్‌నగర్ గ్రామం ఎంపికైంది. పైలెట్ ప్రాజెక్టు కింద చేప ట్టిన భూభారతి డిజిటల్ సర్వేను సోమవారం సాలార్‌నగర్ గ్రామంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు హాజరై ప్రారం భించారు. అనంతరం సర్వే ఏజెన్సీ వారితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజుల్లో సర్వే పూర్త వుతుందని తదితర అంశాలను సిబ్బందితో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా మహ్మదా బాద్ భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. సోమవారం మహ్మ దాబాద్ మండలంలోని మంగంపేట్‌లో జరి గిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా పేరుకపోయిన సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని, దీనికి రైతులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీ కిషన్‌రావు, తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ శేఖర్, ఆర్ఐ హైమద్, మాజీ ఎంపీపీ శాంతిరంగ్యా, నాయకులు నారాయణ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇండ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నిర్మాణ పనులు ప్రారంభించాలి

నారాయణపేట టౌన్/ రూరల్, జూన్ 9 : ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వెంటనే ప్రారం భించాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఆమె పంపిణీ చేశారు. అలాగే మండలంలోని పలు వృథ బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కాలమ్మకు రూ. 39 వేలు, బోయల క్ష్మికి రూ.44వేలు, నీరటి లక్ష్మికి రూ.40వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, ఎంపీడీవో సుదర్శన్, ఎంపీవో బాలాజీ పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి కృషి

మూసాపేట(అడ్డాకుల), జూన్ 9 : రైతులు భూభారతిలో రెవెన్యూ సదస్సులో రైతులు చేసుకున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అడ్డాకుల తాసీల్దార్ శేఖర్ సూచించారు. అడ్డాకుల మండలంలోని తిమ్మాయిపల్లిలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో రైతులు భూ సమస్యపై 75 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తాసీల్దార్ తెలిపారు. రైతులు చేసుకున్న ప్రతి దరఖాస్తుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తాసీల్దార్ చెప్పారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, జూన్ 9 : జడ్చర్ల మండలంలోని చిట్ట బోయిన్‌పల్లి, పెద్దఆదిరాల గ్రామాల్లో సోమవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సుల్లో విరాసత్, ఎక్స్ టింట్, డీఎస్, నెంబర్ మిస్సింగ్, సాదా బైనామాలు, ఓఆర్‌సీలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ నర్సిం గ్‌రావు తెలిపారు. సోమవారం మొత్తం 26 దరఖాస్తులు రాగా అందులో విరాసత్-3, ఎక్స్‌టెంట్-1, నేమ్ కరక్షణ్-2, నెంబర్ మిస్సింగ్-6, సాదా బైనామాలు-5, ఓఆర్‌సీ-2, డిజిటల్ సైన్-1, ఇతర ములు 6 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ కిశోర్, ఆర్ ఐలు వెంకట్రా ములు, హర్ష వర్ధన్‌రెడ్డి, ఉన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జూన్ 9 : ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ కిషన్ కోరారు. సోమవారం కొత్తూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. కొత్తూర్‌లో 25 దరఖాస్తులు, రావుల పల్లిలో 11 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ గీత, ఆర్ ఐలు వెంకటేశ్, బాలసుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు.

హన్వాడలో..

హన్వాడ, జూన్ 9 : మండలంలోని బుద్దారం, గుడ్డిమాల్కాపురం గ్రామాల్లో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తాసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ భూసమస్యలపై ఏమైనా సమస్యలుంటే దరఖాస్తులు చేసు కోవాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ వెంకటేశ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కానుకుర్తిలో..

దామర గిద్ద, జూన్ 9 : మండలంలోని కానుకుర్తిలో భూభారతి కార్యక్రమాన్ని సోమవారం రెవెన్యూ శాఖ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా భూములల్లో గుంటలు తక్కువ ఉన్న రైతుల వివరాలు తీసు కొని పాత రికార్డులు పరిశీలించి సరిచేశారు. చాలా గ్రామాల్లో ఒక రైతు భూమి ఇంకొక రైతు కబ్జాల ఉన్న భూముల సర్వేల కోసం ఎన్నిసార్లు డబ్బులు కట్టి దరఖాస్తు చేసుకున్నా సర్వేయ